## బ్రెయిలీ లిపిలో

# వేదగణితం

"సంస్కృత మిత్ర"

**డా॥ రేమెళ్ళ అవధానులు**

ఎమ్.ఎస్‌సి. (న్యూక్లియర్ ఫిజిక్స్), ఎమ్.ఏ., పిహెచ్.డి. (సంస్కృతం), ఎమ్.ఏ., పిహెచ్.డి. (జ్యోతిషం)
డిప్యూటీ డైరెక్టర్ (కంప్యూటర్స్) (రిటైర్డ్.), నిమ్స్, హైదరాబాద్.

శ్రీ వేదభారతి వ్యవస్థాపకులు

*పోలిశెట్టి సోమసుందరం ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అధినేత*

***మాన్యశ్రీ పోలిశెట్టి శ్రీహరిప్రసాదరావు*** *గారి*

*సౌజన్యముతోను, ఆర్థిక సహకారంతోను*

*ఈ గ్రంథము ముద్రితమైనది.*

**శ్రీ వేదభారతి**

**హైదరాబాద్**

**2014**

# ముందుమాట

వేదగణితం అనేమాట ఈ రోజుల్లో, మనదేశంలోను, విదేశాల్లోను మారుమ్రోగుతోంది. నిజానికి ఇది చాలా ప్రాచీనమైనది. భారతదేశంలో కొన్ని వేల సంవత్సరకాలం నుండీ ఇది ప్రసిద్ధిలో ఉంది. వేదగణితం అనే మాటకు వేదాలకు సంబంధించిన గణితం అని అర్థం. ఆధ్యాత్మిక జ్ఞానం, లౌకిక జ్ఞానం కూడా అందులో అంతర్భాగాలు. సనాతన ధర్మాన్ని అనుసరించే వారందరికి ఇవి అతి పవిత్ర గ్రంథాలు. మహర్షులు తపస్సు చేస్తున్నప్పుడు, సమాధి స్థితిలో వారికి గోచరించిన విశ్వ రహస్యాలు వాక్యరూపంలో ప్రకటితమయ్యాయి. ఆ వాక్య సముదాయాలే వేదాలు. ఈ సత్యవాక్యాలు ఏనాటివి? అని ప్రశ్నిస్తే, విశ్వావిర్భావకాలంనాటివని, లేక అంతకంటే కూడా ముందు బీజరూపంలో ఉండేవని పెద్దలు సమాధానం చెబుతారు. ఇది మానవాళికి చెందిన గొప్ప వారసత్వ సంపద. ఈనాటి ఆధునిక శాస్త్రీయ విజ్ఞాన విషయాలన్నింటికి మూలాధారం మన వేదాలు.

## వేదవేదాంగాలలో గణిత విజ్ఞానం

ఆధ్యాత్మిక జ్ఞానానికి చెందిన అత్యున్నత స్థాయి చర్చలు, వాటి సారాంశము మనకు వేదంలోని నాలుగవ భాగమైన ఉపనిషత్తులలో లభిస్తుండగా, మానవాళి యోగక్షేమాలకు సంబంధించిన అనేక యజ్ఞాల గురించిన వివరణలు వేదంలోని మొదటి మూడు భాగాలైన సంహిత,

"నెమళ్ళకు శిరస్సుపై ఉండేశిఖవలె, సర్పరాజములకు శిరస్సుపై ఉండే మణులవలె, వేదాంగశాస్త్రాలన్నింటికీ గణితం (జ్యోతిషం) శిరస్థానీయమైనది" అదేవిధంగా ఛందస్సు అనే పేరుతో పిలవబడే ఇంకొక వేదాంగశాస్త్ర గ్రంథంలో "సంబంధాలు, వరుసలు" అనే శీర్షిక వంటి గణితశాస్త్రానికి చెందిన అనేక అంశాలు చాలా వివరంగా కనిపిస్తున్నాయి.

## భారతదేశంలో గణితశాస్త్రవేత్తలు

ఈ గణితశాస్త్ర అభివృద్ధికి సూర్యుడు, పితామహుడు, వసిష్ఠుడు, మేధాతిథి, గర్గుడు, లోమశుడు, చ్యవనుడు మొదలైనవారెందరో కృషిచేశారు. ఈ మహర్షులకాలం తరువాత, మధ్యకాలాల్లో ఈ గణితశాస్త్రానికి కృషిచేసిన ఖగోళశాస్త్రవేత్తలు వరాహమిహిరుడు, ఆర్యభట (ఆర్యభట్టు అను కొందరంటారు), భాస్కరాచార్య-1, భాస్కరాచార్య-2, బ్రహ్మగుప్తుడు, మహావీరాచార్యుడు, కాలకాచార్యుడు, పృథుయశస్సు, పావులూరి మల్లన్న మొదలైనవారెందరో ఉన్నారు. ఈ పరంపరలోనే గణితశాస్త్రాన్ని చాలా విశిష్టంగా అభివృద్ధిచేసిన ఆధునిక మనీషి, తపస్వి పూరీజగన్నాథ గోవర్ధన శంకరమఠానికి చెందిన జగద్గురువులు శ్రీశ్రీశ్రీ భారతీ కృష్ణతీర్థస్వామివారు. వారు "వేదగణితం" అనే పేరుతో, 1960లో ఒక గ్రంథాన్ని వ్రాశారు.

2. వేదగణితాన్ని చాలా సులభంగా నేర్చుకోవచ్చు. త్వరగా వినియోగించవచ్చు. లెక్కల్లో సామాన్యంగా చేసే పొరపాట్లను చాలావరకు తొలగించవచ్చు.

3. పోటీ పరీక్షలకు వెళ్ళేవారికి వేదగణితం చాలా బాగా ఉపయోగిస్తుంది.

4. నోటిలెక్కల పద్ధతిలో ఎంత పెద్ద సమస్యనైనా అతి త్వరగా పరిష్కరించవచ్చు. ఒక్క చిన్న వాక్యంద్వారా సమాధానాన్ని అందించవచ్చు.

5. అంకెల మధ్య ఉండే అనుబంధాన్ని గుర్తించడం అనే ఒక విశిష్ట పద్ధతి ఇందులో బాగా ఉపయోగిస్తుంది.

6. విద్యార్థులలో స్వతంత్రంగా ఆలోచించే పద్ధతిని (సృజనాత్మకతను) అభివృద్ధి చేస్తుంది.

7. అన్నింటికీమించి, విద్యలో "విలువలను" పెంపొందిస్తుంది.

## ఆవశ్యకత

ఈ ప్రయోజనాల దృష్ట్యా వేదగణితాన్ని "శ్రీ వేదభారతి" మన విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని, అనేక మాధ్యమాలద్వారా నాలుగు దశాబ్దాలుగా ప్రచారం చేస్తోంది.

పోటీపరీక్షలలో పాల్గొనాలనే అభిలాష ఉన్న, నేత్రావరోధం ఉన్న మన ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు యువత ఈ గ్రంథం కావాలని

సామాజిక అవసరాన్ని, బాధ్యతను నిర్వహించుకున్నామనే సంతృప్తితో ఈ గ్రంథాన్ని విడుదల చేస్తున్నాము.

**డా॥ రేమెళ్ళ అవధానులు**

"జయ" "శ్రీరామనవమి"
8-04-2014
హైదరాబాద్.